క్లుప్తంగా

ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



డీఈఓకు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

నంద్యాల(న్యూటౌన్): ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని సర్వజన విద్యార్థి సమాఖ్య నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం డీఈఓ సుధాకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఆదివారం కూడా తరగతులు నిర్వహిస్తున్నారని, అలాంటి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆదివారం అలాంటి పాఠశాలలపై ఎంఈఓల పర్యవేక్షణ ఉంచాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు సుభాష్, అంజనప్ప పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఎస్ఐ



బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ నిరంజన్‌రెడ్డి

రుద్రవరం: మండల ఎస్ఐగా నిరంజన్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న శరత్‌కుమార్ రెడ్డిని ఉన్నతాధికారులు ఎమ్మిగనూరుకు బదిలీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న నిరంజన్‌రెడ్డిని రుద్రవరానికి బదిలీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారు తమ స్థానాల్లో విధుల్లో చేరారు. చేపట్టారు.

పిల్లలను బడిలో చేర్పించాలి



ఉయ్యాలవాడలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఉయ్యాలవాడ : బడి బయట ఉన్న 5 – 18 సంవత్సరాల్లోపు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని ఎంఈఓ వీరప్రతాప్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక రెగ్యులర్ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. నాడు- నేడు ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులను ప్రభుత్వం కల్పించిందన్నారు. అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మర్రి చెట్టును తొలగించొద్దు

జూపాడుబంగ్లా: 350ఏళ్ల చరిత్ర ఉన్న పురాతన మర్రి చెట్టును నేషనల్‌హైవే రోడ్డు నిర్మాణం కోసం తొలగించేదుకు యత్నించగా తంగడంచ, మండ్లెం గ్రామాల ప్రజలు బుధవారం అడ్డుకొని అభ్యంతరం వ్యక్తం చేశారు. మండ్లెం -తంగడంచ గ్రామాల మధ్యన కర్నూలు–గుంటూరు రహదారి పక్కన సర్వేనెంబర్ 90, 11లలో అజంతా శ్రీనివాసులు పొలం వద్ద 350 ఏళ్ల చరిత్ర కలిగి 50మీటర్ల వ్యాసార్థం ఉన్న పురాతన ఊడలమర్రిచెట్టు ఉంది. ఈ చెట్టుకు ప్రజలు నిత్యం పూజలు చేయడంతో పాటు కోర్కెలు తీర్చేకల్పవృక్షంగా విరాజిల్లుతోంది. అంతేకాకుండా చెట్టుమొదట్లో ఉన్న అరుగు ప్రయాణికులకు సేదతీర్చటంతో పాటు శివరాత్రి, ఉగాది పర్వదినాల్లో కాలినడకన శ్రీశైలం వెళ్లే పాదయాత్రికులకు చెట్టు నీడనే అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. హైవే నిర్మాణానికి కొలతలు చేపట్టిన సమయంలో వృక్షాన్ని నేలకూల్చమని పేర్కొన్న అధికారులు అలైన్‌మెంట్లో చెట్టు వివరాలు కనపర్చకుండా ఎలా నేలకూల్చుతారని ప్రశ్నించారు. అధికారులు చర్యలు తీసుకొని పురాతనమైన వృక్షాన్ని కాపాడాలని కోరుతున్నారు.

క్రీడల్లో సత్తా చాటండి



ఆన్‌లైన్ నమోదు చేస్తున్న మున్సిపల్ కమిషనర్

నంద్యాల(సిటీ): ఆడుదాం ఆంధ్ర పోటీల్లో పాల్గొని వివిధ క్రీడా పోటీల్లో క్రీడాకారులు పాల్గొని సత్తా చాటాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి సూచించారు. పట్టణంలో బుధవారం స్థానిక డిగ్రీ కళాశాలలో నమోదు కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ శశికళారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఆయన మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన యువతీ యువకులు ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలకు నమోదు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థి దశలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యం ఉందని, పోటీల్లో పాల్గొని సత్తా చాటాలని సూచించారు. ఎంహెచ్ఓ డాక్టర్ అంకిరెడ్డి, మెప్మా సీఎంఎం విజయభాస్కరరెడ్డి పాల్గొన్నారు.

మార్పులు, చేర్పులపై జాగ్రత్తలు తీసుకోవాలి

మహానంది: ఓటరు జాబితాకు సంబంధించి సవరణలు, మార్పులు, చేర్పులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీశైలం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటశివ ఆదేశించారు. మహానంది తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం బీఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ జనార్దన్‌శెట్టి, డీటీ సత్యశ్రీనివాసులు, ఏఈఓ రామసుబ్బయ్య పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి కొనసాగింపు



బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



ఆర్.నాగులవరంలో లబ్ధిదారుకు పథకాల గురించి వివరిస్తున్న నాయకులు



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న దృశ్యం



ముత్యాలపాడులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన దృశ్యం

నంద్యాల(అర్బన్): రాబోయే రోజుల్లో కూడా సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే జగనన్ననే మళ్లీ సీఎం గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. నంద్యాల మండలం పెద్దకొట్టాల గ్రామంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.36.66 కోట్లు ప్రభుత్వం వెచ్చించినట్లు ఎంపీడీఓ సుగుణశ్రీ తెలిపారు. గ్రామ సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును వైఎస్సార్‌సీపీ నాయకులు శివనాగిరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరాముడు పాల్గొన్నారు.

రుద్రవరం: ఇప్పటి వరకు అందుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి పనులు ఇంకా కొనసాగాలంటే జగనన్నకే మళ్లీ అధికారం ఇవ్వాలని ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రసాద రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ పాణ్యం నాగేష్ ప్రజలను కోరారు. మండలంలోని ఆర్.నాగులవరంలో బుధవారం నోడల్ అధికారులు శ్రీనివాస శర్మ, ఓబులేసు ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. నోడల్ అధికారులు నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆ గ్రామ సచివాలయం పరిధిలో ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించే డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం నాయకులు వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. తదనంతరం గ్రామంలో తిరిగి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, టీడీపీ, వైఎస్సార్‌సీపీ పాలనలోని తేడాలను వివరించారు. ఉప సర్పంచు సింహం, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, నాయకులు వెంకటస్వామి,దస్తగిరి ఎర్రన్న,జయరాముడు ఉన్నారు.

గోస్పాడు: నెహ్రూ నగర్, ఎస్. నాగులవరం గ్రామాల్లోని లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.13.83 కోట్లు అందించిందని ఈఓఆర్‌డీ అనసూయ తెలిపారు. మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పథకాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ లక్ష్మీకాంతమ్మ, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

శిరివెళ్ల: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ నాయక్ వసీం పేర్కొన్నారు. బుధవారం గంగవరంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాల లబ్ధి, ప్రభుత్వంపై ప్రజల సంతృప్తిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాలుగేళ్లలో గ్రామంలో రూ. 36 కోట్ల సంక్షేమం, అభివృద్ధి జరిగిందని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం వివరించారు. ఈఓఆర్డీ నాగేంద్ర, పార్టీ గ్రామ నాయకుడు విజయ భాస్కరరెడ్డి, బోయలకుంట్ల సర్పంచు జింకల నాగన్న, సచివాలయ కన్వీనర్లు విశ్వనాథరెడ్డి, రమణ, విజయ్, సుశీల, నాయకులు గంగయ్య, రిటైర్డ్ ఎంఈఓ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

చాగలమర్రి: నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం జరగడం లేదని విమర్శిస్తున్న టీడీపీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా? అని జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ షేక్ బాబులాల్, పార్టీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, తోడేండ్లపల్లె గ్రామ సర్పంచ్ గోవిందయ్య, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేష రమేష్ సవాల్ విసిరారు. బుధవారం ముత్యాలపాడు–2వ సచివాలయంలో ఎంపీడీఓ మహబూబ్‌దౌలా ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ, అభివృద్ధి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సచివాలయం పరిధిలోని తోడేండ్లపల్లె, చక్రవర్తులపల్లె గ్రామాలకు సుమారు రూ.18.00 కోట్లు సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం వెచ్చించిందని చెప్పారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, ఎంపీటీసీసీ వెంకటరాముడు, ఉప సర్పంచ్ ఓబులేసు, నాయకులు శ్రీనివాసులు, వరికూటి సుబ్బరాయుడు, అంకాల్‌రెడ్డి, రహీమాన్, కె.దస్తగిరి, సచివాలయ కార్యదర్శి దాసు పాల్గొన్నారు.

ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరిస్తున్నాం

నంద్యాల(సిటీ): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరిస్తున్నామని పలువురు నాయకులు పేర్కొన్నారు. పట్టణంలో వార్డుకు పోదాం కార్యక్రమాన్ని బుధవారం 7, 18, 30వ వార్డుల్లో నిర్వహించారు.

⇨ 7వ వార్డు ఫరూఖ్ నగర్‌లో వార్డు కౌన్సిలర్ అబ్దుల్ కలాంబాషా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని వివరించారు. ప్రతి ఒక్కరికీ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారని చెప్పారు. వార్డులో ఈ నాలుగేళ్లలో సుమారుగా రూ.25.33కోట్లు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ప్రజలకు అందిందన్నారు. మెప్మా సీఎంఎం విజయభాస్కరరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

⇨ 18వ వార్డులో ఎన్‌జీఓ కాలనీలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును కౌన్సిలర్ దేశం సులోచన ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా లేవని, ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ ఏఏ పథకాలు అందుతున్నాయో అని చెప్పేంత పారదర్శక పాలన అందించిన జగనన్నకే దక్కుతుందన్నారు. నాలుగున్నరేళ్లలో రూ.22.72కోట్ల మేర డీబీటీ నాన్ డీబీటీ ద్వారా అభివృద్ధి సంక్షేమాన్ని అందించామన్నారు. నాయకులు సన్నల సాయిరాం రెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

⇨ 30వ వార్డు ఎంఎస్ నగర్‌లో కౌన్సిలర్ పోలూరు లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. వార్డు పరిధిలో జరిగిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించిన వివరాల డిస్‌ప్లే బోర్డును ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం కౌన్సిల మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, నాలుగున్నరేళ్లలో రూ.17.28కోట్లతో సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా వార్డుకు లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్ పోలూరు రామచంద్రుడు, అధికారులు పాల్గొన్నారు.







ఫారూఖ్ నగర్‌లో మాట్లాడుతున్న కౌన్సిలర్ కలాంబాషా, 18వ వార్డులో, ఎంఎస్ నగర్‌లో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

దరఖాస్తు చేసుకోండి

ఉయ్యాలవాడ : ఆడుదాం ఆంధ్రా పోటీలకు 15 సంవత్సరాలు దాటిన బాలబాలికలు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహిస్తుందని చెప్పారు. క్రీడల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు డిసెంబర్ 13వ తేదీలోపు 1902, సచివాలయం, ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

బీమా సాయం అందజేత

చాగలమర్రి: ముత్యాలపాడు గ్రామ సచివాలయం–2 పరిధిలోని చక్రవర్తులపల్లె గ్రామానికి చెందిన కరిమద్దేల లక్ష్మీనరసమ్మ(49) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10వేల నగదును ఎంపీడీఓ మహబూబ్‌దౌలా, సర్పంచ్ గోవిందయ్య అందజేశారు.

NATIONAL CONSUMER DISPUTES REDRESSAL COMMISSION
(Constituted under Consumer Protection Act, 1986)
Upbhokta Nyay Bhawan, 'F' Block, General Pool Office Complex INA, New Delhi-23.
Revision Petition No.322 of 2017
(Against the order dated: 11.08.2016 in First Appeal No.103 of 2015 of the State Consumer Disputes Redressal Commission, Andhra Pradesh)
M/s. Road Safety Club Pvt. Ltd., ... Petitioner
Vs
V.Lakshmi Devi & 3 others ...Respondents
To
1. V.Lakshmi Devi, W/o Late V. Shamba Siva Reddy, R/o Besides Hanuman Temple Saidapuram Village, Kadiri Mandal, Anantapur Dist., Hyderabad.
1(A). V. Lakshmi Devi, Presently At D.No.3-13, Main Road, A.Kodur Post, Nandyal-518502, Hyderabad.
NOTICE
Whereas M/s. Road Safety Club Pvt. Ltd., Vs. V.Lakshmi Devi & 3 others., have filed a Revision Petition No.322 of 2017 against the order dated 11.08.2016 in First Appeal No.103 of 2015 of the State Commission, Hyderabad. The above mentioned Revision Petition is pending before the National Commission, New Delhi wherein you have been arrayed as Respondent.
Whereas this Commission has ordered vide order dated 31.10.2023 to effect service upon you by this Publication returnable 11.12.2023.
Now, therefore, take notice that you are hereby directed to appear before this Commission in person or through your counsel / authorised representative on 11.12.2023 at 10.30 a.m. failing which the Petition will be disposed of ex-parte on merits.
Dated this the 10th November, 2023.
Sd/- SECTION OFFICER.



ప్రజా సంక్షేమమే లక్ష్యం



మందలూరులో పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల

రుద్రవరం: అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలుతో పాటు వివిధ రకాల పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మందలూరు,నక్కలదిన్నె గ్రామాల్లో బుధవారం ఆయన ఉదయం నుంచి రాత్రి వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి పథకాల అమలు, వలంటీర్ల పనితీరు, జగనన్న పాలనపై అడిగి తెలుసుకున్నారు. పథకాల ద్వారా సొమ్ము అందిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఆయన మాట్లాడుతూ మందలూరు సచివాలయం పరిధిలోని 1,126 కుటుంబాలకు ప్రత్యక్షంగా,పరోక్షంగా రూ.25.72 కోట్ల లబ్ధి చేకూరిందని వివరించారు. సాయమందుకున్న వారంతా రాబోయే రోజుల్లో జగనన్న మద్దతుగా నిలవాలని కోరారు. గ్రామ పర్యటనలో పలువురు వివిధ సమస్యలను ప్రస్తావించగా.. వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, సర్పంచు నిర్మలాదేవి, మండల ఉపాధ్యక్షుడు వీరశంకర్‌రెడ్డి, ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శాంతన్న, ఏఈలు వెంకటరాముడు, ప్రమోద్, రాఘవేంద్రారెడ్డి, ఏపీఓ ప్రతాప్,ఎంఈఓ శ్రీలక్ష్మి, వ్యవసాయాధికారి శ్రీకృష్ణ, ఏఈఓ రాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రసాదరెడ్డి,నాయకులు శ్రీనివాస రెడ్డి,రామకృష్ణారెడ్డి,నాగరాజు,రమణారెడ్డి,రహీం ఉన్నారు.

బీమా సొమ్ము అందజేత

రుద్రవరం: మండలంలోని ముత్తలూరు వార్డు సభ్యురాలు భర్త, వైఎస్సార్‌సీపీ నాయకుడు చిట్టిగాళ్ల ఓబులేస్ (34) గుండె పోటుతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అక్కడికి వెళ్లి మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి పాములేటి సచివాలయ సిబ్బంది వైఎస్సార్ బీమా కింద తక్షణ సాయంగా రూ.10వేలను ఎమ్మెల్యే చేతుల మీదుగా మృతుడి భార్య ఓళమ్మకు అందజేశారు. అలాగే ఆళ్లగడ్డ వ్యవసాయా మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి ఉన్నారు.

సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలి

నంద్యాల(న్యూటౌన్): ఎనర్జీ అసిస్టెంట్లను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని ఎనర్జీ అసిస్టెంట్ల సంఘం నాయకులు కోరారు. బుధవారం ముఖ్యమంత్రికి లేఖ రాసే కార్యక్రమంలో భాగంగా స్థానిక పోస్టాఫీసు కార్యాలయం వద్ద పోస్టుకార్డు ఉద్యమాన్ని సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం నాయకులు చిరంజీవి, శరత్‌చంద్రారెడ్డి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని, ఈహెచ్ఎస్, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కల్యాణ్ చక్రవర్తి, నాగమధు, రమేష్ పాల్గొన్నారు.

యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

గోస్పాడు: అర్హులైన యువత ఓటర్లుగా నమోదు చేయించుకునేందుకు అవకాశముందని తహసీల్దార్ విజయ శేఖర్ పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండే వారందరూ మీ ఏరియా బీఎల్ఓ వద్ద గాని, తహసీల్దారు కార్యాలయంలో కానీ లేదా ఆన్‌లైన్‌లో ఓటరుగా నమోదుకు ఫారం–6 దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మండలంలోని ఓటర్లందరూ తమ ఓటును సరి చూసుకొని తప్పులుంటే సవరణకు ఫారం–8తో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

అక్రమ నిర్మాణాలకు అడ్డేదీ?



గాంధీ చౌక్‌లో అక్రమంగా నిర్మిస్తున్న దృశ్యం

నంద్యాల(సిటీ): పట్టణంలో అక్రమ నిర్మాణాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. జిల్లా కేంద్రంగా మారిన తరువాత పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అభివృద్ధికి ఆటంకాలుగా పలు ప్రాంతాలలో ఎన్‌క్రోచ్‌మెంట్లు యథేచ్ఛగా సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గాంధీచౌక్‌లో గాంధీ విగ్రహం పక్కన ఓ దుకాణదారుడు అక్రమంగా నిర్మాణం చేపట్టారు. కూరగాయల మార్కెట్ (పెద్ద మార్కెట్)కు కూత వేటు దూరంలో రోడ్డును ఆనుకుని అక్రమం నిర్మాణం చేపడుతున్నా అధికారులు స్పందించకపోవడం విశేషం. నిత్యం రద్దీగా ఉన్న ఈ ప్రాంతంలో కనీసం పార్కింగ్‌కు కూడా స్థలం లేకుండా నిర్మాణాలు సాగిస్తుండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రజా సౌకర్యాల నిమిత్తం గతేడాది నవంబర్ 22వ తేదీ నుంచి నాలుగు రోజులపాటు అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించినా ఫలితం లేకపోయింది. సుమారుగా 11బృందాలుగా 120 మంది మున్సిపల్, పోలీసు అధికారుల సహకారంతో ఆక్రమణలు పలు తొలగించారే కానీ ఆయా ఆక్రమణలు మళ్లీ పునరావృతం కాకుండా చూడడంలో విఫలమయ్యారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సచివాలయ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది ఆక్రమణలపై చర్యలు తీసుకోకపోవడానికి అమ్యామ్యాలే కారణమని ఆరోపణలు ఉన్నాయి.

కరువు మండలంగా ప్రకటించాలి



మాట్లాడుతున్న వ్యవసాయాధికారి రాజేంద్రకుమార్

ఉయ్యాలవాడ : మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేలా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ప్రజా ప్రతినిధులు ముక్త కంఠంతో మొరపెట్టుకున్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ అధ్యక్షతన, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా వ్యవసాయశాఖపై చర్చ ప్రారంభమైంది. ఏఓ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ రబీలో 28 వేల ఎకరాల్లో రైతులు పప్పుశనగ సాగు చేశారని సభ దృష్టికి తెచ్చారు. ఆర్.జంబులదిన్నె, హరివరం, ఉయ్యాలవాడ ఎంపీటీసీ సభ్యులు బాలిరెడ్డి, పీరయ్య, గగ్గెర వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు గురుప్రసాద్‌రెడ్డి, రామమద్దిలేటిరెడ్డి, ఓబులేస్, ప్రసాద్, సరాబు ఉమా మాట్లాడుతూ శనగ సాగు చేసి 50 రోజులు దాటిందని, అయితే వర్షాభావ పరిస్థితుల వల్ల పంట ఎండు దశకు చేరుకుందని చెప్పారు. పంట సాగుకు రూ.18 వేలు పెట్టుబడి పెట్టారని, అధికారులు పంట లను పరిశీలించి ఈ క్రాప్ నమోదు చేసి బాధిత రైతులకు ప్రభుత్వం నుంచి అందే పరిహారాన్ని అందేలా నివేదికలు ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు ఎంపీపీ తెలిపారు. ఏపీఓ రవిప్రకాష్ మాట్లాడుతూ ఈ ఏడాది మండలంలో 85 ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్, కొబ్బరి, మునగ, జామ, నిమ్మ పండ్ల తోటలు సాగు చేశారన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు అభివృద్ధి నివేదికలు చదివి వినిపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కసాని పుణ్యలక్ష్మీదేవి, వైద్యాధికారులు వెంకటసుబ్బయ్య, అపర్ణ, శివలింగమ్మ, ట్రాన్స్‌కో ఏఈ గురప్ప తదితరులు పాల్గొన్నారు.

మహానందీశ్వరుడి సన్నిధిలో..



శివశంకర స్వామిజీతో ఈఓ, అర్చకులు

మహానంది: మహానందీశ్వరుడి సన్నిధిలో అనంతపురం జిల్లాకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు అల్వకొండ శివశంకర స్వామిజీ (అప్పాస్వామి) బుధవారం పూజలు నిర్వహించారు. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ మేరకు ఆయన శ్రీ కామేశ్వరీదేవి, శ్రీ మహానందీశ్వరస్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. అనంతరం స్థానిక అలంకార మండపంలో స్వామిజీకి స్వామి,అమ్మవారి ప్రసాదాలు అందించారు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి

మహానంది: రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేందుకు పొలంబడి నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ సరళమ్మ తెలిపారు. బొల్లవరం గ్రామంలో బుధవారం డాక్టర్ వైఎస్సార్ పొలంబడి క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పొలంబడి ద్వారా రైతుల్లో విశ్లేషణాత్మకత పెంపొంది సమస్యలు వచ్చినప్పుడు స్వతహాగా నిర్ణయం తీసుకోగలరన్నారు.

చిరుధాన్యాల సాగుకు ప్రాధాన్యతనివ్వండి

నంద్యాల(అర్బన్): వర్షాభావ పరిస్థితులు, రిజర్వేయర్లలో తగ్గిన నీటి మట్టం కారణంగా రబీలో రైతులు వరిపైరు సాగు చేయవద్దని, ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల పంటల సాగు చేయాలని నంద్యాల మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. రబీ సాగుపై బుధవారం నంద్యాల మండలం బిల్లలాపురం గ్రామ రైతులతో సాగు నీటి విషయంపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ తక్కువ సమయంలో పంటలు చేతికి వచ్చే చిరుధాన్యాలైన కొర్రలు, రాగులు, పప్పుధాన్యాలైన పెసలు, అలసందలు, ఉలువల సాగు చేయాలని సూచించారు.

వ్యక్తి ఆత్మహత్య



మృతి చెందిన నాగేంద్ర

ఉయ్యాలవాడ : మండలంలోని ఆర్.పాంపల్లె గ్రామానికి చెందిన నగిరి నాగేంద్ర(38) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి తెలిపిన వివరాల మేరకు.. నాగేంద్ర కొన్ని నెలలుగా కడుపు నొప్పితో బాధపడుతుండేవాడు. ఉదయం కడుపు నొప్పి తీవ్రంగా రావడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో బయటనున్న రేకుల షెడ్‌లో బిండెల తాడుతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెల్లడించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శిరివెళ్ల బ్రాంచ్, R.O. కర్నూలు. ఫోన్: 08519-236080.
ubin0825981@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ–వేలం అమ్మకం ప్రకటన

ఇంతకుముందరి ఆంధ్రా బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖాపెట్టబడిన / ఛార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ఇంతకుముందరి ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకోబడినదని, దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ కో–ఆబ్లిగెంట్స్ (పట్టికలో వివరాలు పేర్కొనబడినవి) నుండి ఇంతకుముందరి ఆంధ్రా బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి (పట్టికలో తెలియ జేయబడింది) మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 15 డిసెంబర్ 2023న సమయం 15:00 గం నుండి 16:00 గం. వరకు విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు, కో–ఆబ్లిగెంట్‌కు మరియు గ్యారంటార్(ల)కు (వివరాలు పట్టికలో తెలియజేయబడినవి) ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. రిజర్వు ధర మరియు బయానా దిగువ పట్టికలో తెలిపిన విధంగా ఉంటాయి.

ఖాతా, రుణగ్రహీత/లు, గ్యారంటార్/లు, మొ॥వారి పేరు	ఆర్‌పి/ఇఎండి/ఖాతా నం./ నిర్మాణాత్మక స్వాధీనంలో ఉన్న ఆస్తి
1. శ్రీ కల్లా వెంగన్న (రుణగ్రహీత) తండ్రి కలా తిమ్మన్న, ఇ.నం. 3-27-88, గోస్పాడు, తిమ్మారెడ్డి నగర్, యాళ్లూరు, గోస్పాడు - 518 753. 2. శ్రీ కె. విజయ్ కుమార్ (సహ-రుణగ్రహీత), తండ్రి కె. యాగన్న, ఇ.నం. 3-27-88, తిమ్మారెడ్డి నగర్, యాళ్లూరు, గోస్పాడు - 518 753.	శిరివెళ్ల ఎస్ఆర్ఓ. అండ్ కర్నూలు జిల్లా, గోస్పాడు మండలం, యల్లూరు గ్రామం మరియు పంచాయతి, 145.20 చ.గ. భూమి విస్తీర్ణం, సర్వే నం. 350/1A, 350/2A, 350/2B, బ్లాక్ నం. 3, ఇ.నం. 3-81 వద్ద గల శ్రీ కల్లా వెంగన్నకు చెందిన నివాస భూమి మరియు భవనం యావత్తు. సరిహద్దులు : తూర్పు : కల్లా నాగన్న కల్లం, పడమర : రాస్తా, ఉత్తరం : మస్తాన్ భూమి, దక్షిణం : మగళగిరి వెంకటేశ్వర్లు ఓపెన్ సైట్. రిజర్వు ధర : రూ. 13,93,000/- (పదమూడు లక్షల తొంభైమూడు వేల రూపాయలు మాత్రమే) బయానా : రూ. 1,39,300/- బిడ్ పెరుగుదల : 20,000/- IFSC Code : UBIN0825981, A/c. No. 259811980050000.

చెల్లించవలసిన బకాయి మొత్తం :రూ. 13.74,980.90 (పదమూడు లక్షల డెబ్బైనాలుగువేల తొమ్మిది వందల ఎనభై రూపాయల తొంభై పైసలు మాత్రమే)
బయానా దాఖలుకు చివరి తేది 14.12.2023న సా.5.00 గం. వరకు
ఇ–వేలం తేది మరియు సమయం: 15.12.2023న 15:00 గం. నుండి 16:00 గం. మధ్య. వేలం చివరి 10 నిమిషాలలో బిడ్ వేసినట్లయితే వేలం చివరి సమయం ప్రతీసారి 10 నిమిషాలు పొడిగించబడును.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం www.unionbankofindia.co.in మరియు ఇ–వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ www.mstcecommerce.comలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయగలరు.
(పైన తెలిపిన సదరు తేదీన ఇ–వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లకు మరియు గ్యారంటార్‌కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించబడును)
తేది: 28.11.2023, ప్రదేశం: శిరివెళ్ల — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నంద్యాల, ఆళ్లగడ్డ
99122 20581 (నంద్యాల)
70750 09103 (ఆళ్లగడ్డ)
Office mail : sakshiknladvt@gmail.com